

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 25-07-2026 | సంపుటి - 30 | సంచిక - 62 | రూ : 4 | పేజీలు: 8

# పని ప్రదేశాలకు సమీపంలోనే ప్లాట్లు

**అనువైన స్థలాలను గుర్తించండి**

**'క్యూర్' పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

2లో





## హైడ్రా కమిషనర్ తీరు మారలేదు..

- అహంకార ధోరణి కనిపిస్తోంది
- కోర్టు ధిక్కరణ చర్యలపై క్షమాపణ చెప్పాల్సిందే
- అఫిడవిట్ చూశాక ఆర్మీని దింపే విషయాన్ని పరిశీలిస్తాం: హైకోర్టు

హైదరాబాద్: ఒకే అంశానికి సంబంధించి మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు దాఖలైనా హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ తీరు మారలేదని హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. ''కోర్టు ధిక్కరణకు పాల్పడిన అధికారి దాఖలు చేసిన అఫిడవిట్‌లో కనీసం క్షమాపణ కోరకపోవడం ఆయన మొండివైఖరిని వెల్లడిస్తోంది. ఆయన ఇంతటి అహంకార ధోరణితో ఉన్నారు. ఒకవేళ ఆయనపై చర్యలను ఉపేక్షిస్తే చట్టం ముందు అందరూ సమానం అనే సూత్రం కనుమరుగవుతుంది. న్యాయస్థానం గౌరవప్రతిష్ఠలకు భంగం కలగడమేగాకుండా కోర్టు ఉత్తర్వులు అపహాస్యమవుతాయి. భూ వివాదంలో మళ్లీ జోక్యం చేసుకోబోమన్న హామీతోపాటు క్షమాపణ చెప్పి తీరాల్సిందే'' అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామం సర్వే నం.1, 2లలోని 40 ఎకరాల భూమిలో ఈనెల 17న హైడ్రా కూల్చివేతలు **తరువాయి 2లో**

## మోదీ పేరెత్తితే వంత్‌కు కోపమెందుకు..?

2లో

- యువత మేకిన్ ఇండియాను కోరితే.. భాజపా లీకిన్ ఇండియాను ఇచ్చింది
- నీట్ పేపర్ లీకేజీపై రాహుల్ ఢిల్లీలో కొట్లాడితే... సీఎం కొడంగల్‌లో దాక్కున్నారు
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం.. *10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?*



- పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం
- దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు
- నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు

2లో

## పీఓకేలో నరమేధం.. ఐరాసలో పాకిస్థాన్‌ను ఏకిపారేసిన భారత్



- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అణచివేతపై ఐరాస మౌనాన్ని తప్పుబట్టిన భారత్
- ఇతర దేశాలపై స్పందించే ఐరాస.. పాక్ దురాగతాలను ఎందుకు పట్టించుకోవట్లేదని నిలదీత



## వైజాగ్‌లో అదానీ ఎనర్జీకి రూ. 8,500 కోట్ల భారీ ప్రాజెక్ట్

- ఏపీలో రూ. 8,500 కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టును దక్కించుకున్న అదానీ ఎనర్జీ
- వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా
- డేటా సెంటర్లు, డిజిటల్ ఇన్‌ఫ్రా వృద్ధికి కూడా ఈ ప్రాజెక్ట్ కీలకం
- 30 నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యం
- ఈ ప్రాజెక్ట్‌తో 1,582 కి.మీ. ట్రాన్స్‌మిషన్ లైన్లు, 10,500 ఎంవీఏ సామర్థ్యం అదనం

2లో

## రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదు: అభిజీత్ దీప్కే

- నీట్ వివాదంపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన



## ఎన్‌టీఏలో ప్రక్షాళన.. *47 మంది అధికారులపై వేటు*




- విశ్వసనీయతను పునరుద్ధరించే చర్యల్లో భాగంగా 47 మంది అధికారుల తొలగింపు
- పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానంలోనూ సంస్కరణలు
- నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు భారీ మార్పులకు సన్నాహాలు

2లో

# పని ప్రదేశాలకు సమీపంలోనే ప్లాట్లు

హైదరాబాద్: జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతోపాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే 'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా చూడాలని, దీనివల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని ముఖ్యమంత్రి తెలిపారు. బోధి పెవిలియన్‌లో శుక్రవారం క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు సీఎం సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి గుర్తించిన స్థలాలను తీసుకుని, వేరేచోట ఆయా శాఖలకు కేటాయించాలని సీఎం ఆదేశించారు. ''క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో.. 400 చ.అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా.. ప్రభుత్వం ఇందులో రూ.5 లక్షల భారీ సబ్సిడీని అందిస్తోంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమి ధరను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. తొలిదశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పుర, అంబర్‌పేట, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలివిడతలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనుంది. సంబంధిత నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయండి'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, అహ్మద్ నదీమ్, ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, లోకేశ్‌కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, వీపీ గౌతమ్, ప్రియాంక ఆల తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఏలో ప్రక్షాళన.. 47 మంది అధికారులపై వేటు

నీట్‌యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రక్షాళన దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సంస్థ విశ్వసనీయతను పునరుద్ధరించే లక్ష్యంతో ఎన్‌టీఏలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే సుమారు 47 మంది అధికారులను విధుల నుంచి తొలగించింది. రాబోయే నెల రోజుల్లో ఈ పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తికానున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో భవిష్యత్తులో ఎలాంటి లీకేజీలకు, అవకతవకలకు తావులేకుండా అత్యంత పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే తొలగించిన 47 మంది అధికారులతో పాటు, మరికొందరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానాన్ని కూడా పూర్తిగా మార్చాలని, అంతర్గత నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని భావిస్తోంది. ఈ ఏడాది జరిగిన నీట్‌యూజీ పరీక్షలో పేపర్ లీక్ కావడం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంటులో విపక్షాల నిరసనలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో సుమారు 22 లక్షల మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. పరీక్షల నిర్వహణ వ్యవస్థను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ప్రస్తుతం ఈ చర్యలు చేపడుతోంది. తాజా మార్పులు కేవలం స్వల్ప సర్దుబాట్లు కాదని, వ్యవస్థను సమూలంగా మార్చే 'ఫండమెంటల్ రీసెట్' అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నీట్, జేఈఈ మెయిన్, సీయూఈటీ వంటి 15 నుంచి 20 కీలక జాతీయ స్థాయి పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహిస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే ఈ ప్రవేశ పరీక్షల పవిత్రతను కాపాడటమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశం.

# పీఓకేలో నరమేధం.. ఐరాసలో పాకిస్థాన్‌ను ఏకిపారేసిన భారత్

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) సహా పాకిస్థాన్ వ్యాప్తంగా జరుగుతున్న తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనలపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) మౌనం వహించడాన్ని భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. ఇతర దేశాల్లోని ఇలాంటి పరిణామాలపై గొంతెత్తే ఐరాస.. పాకిస్థాన్ విషయానికి వచ్చేసరికి ఎందుకు మౌనంగా ఉంటోందని నిలదీసింది. ఐరాస భద్రతా మండలిలో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో పాకిస్థాన్ మరోసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తగా, భారత్ ఘాటుగా స్పందించింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీశ్ మాట్లాడుతూ.. 'శాంతియుత వివాద పరిష్కార యంత్రాంగాలను బలోపేతం చేయడం' అనే అంశంపై జరిగిన చర్చలో పాకిస్థాన్ నిజస్వరూపాన్ని ప్రపంచం ముందుంచారు. "పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్ అసలు నైజాన్ని పూర్తిగా బట్టబయలు చేస్తున్నాయి. అక్కడ కశ్మీరీల ప్రాథమిక హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛను పాకిస్థాన్ దశాబ్దాలుగా కాలరాస్తోంది. ఇది ఇప్పుడు జరుగుతున్నది కాదు, దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా పాక్ అనుసరిస్తున్న వ్యూహంలో భాగం" అని హరీశ్ స్పష్టం చేశారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న కశ్మీరీలను పాక్ ప్రభుత్వం కిరాతకంగా అణచివేస్తోందని భారత్ ఆరోపించింది. "గత జూన్ నుంచి ఇప్పటివరకు పాక్ భద్రతా దళాల చేతుల్లో 34 మంది కశ్మీరీలు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలే జులై 14న తారార్‌ఖల్‌లో ఆరుగురు కశ్మీరీలను పాక్ దళాలు హతమార్చాయి" అని హరీశ్ వివరించారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం ఎలా ఖూనీ అవుతోందో కూడా భారత్ ఎత్తిచూపింది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను కల్పిత ఆరోపణలతో జైల్లో పెట్టడం, ఆయన పార్టీ పీటీఐని ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకోవడం వంటి చర్యలను ప్రస్తావించింది. దేశ చరిత్రలో నిరంతరం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పాలన సాగిస్తున్న పాక్ సైన్యం.. రాజ్యాంగంలోని 27వ సవరణ ద్వారా రాజ్యాంగ కుట్రకు పాల్పడిందని విమర్శించింది. ఈ సవరణ ద్వారా సైనిక ఉన్నతాధికారులకు జీవితకాలం పాటు క్రిమినల్ విచారణ నుంచి మినహాయింపు కల్పించారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మతపరమైన కల్పిత కథనాలను ప్రచారం చేయడం మానుకుని, పాకిస్థాన్ తన సొంత సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హరీశ్ హితవు పలికారు. "జమ్మూ కశ్మీర్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగం. ఈ వాస్తవాన్ని పాకిస్థాన్ జీర్ణించుకోలేకపోవచ్చు.

# వైజాగ్‌లో అదానీ ఎనర్జీకి రూ. 8,500 కోట్ల భారీ ప్రాజెక్ట్

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చే దిశగా మరో కీలక ముందడుగు పడింది. ప్రముఖ సంస్థ అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) రాష్ట్రంలో రూ. 8,500 కోట్ల విలువైన భారీ ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టును దక్కించుకుంది. విశాఖపట్నం ప్రాంతంలో ప్రతిపాదిత గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీని ద్వారా సుమారు 4,500 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వం నిర్వహించిన టారిఫ్‌ఆధారిత పోటీ బిడ్డింగ్ (టీబీసీబీ) విధానంలో అత్యంత పోటీతత్వ ధరను కోట్ చేసి అదానీ ఎనర్జీ ఈ ప్రాజెక్టును కైవసం చేసుకుంది. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాజెక్టును 30 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రాజెక్టును 'వైజాగ్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్' అనే ప్రత్యేక సంస్థ (ఎస్‌పీవీ) కింద నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టుపై అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ సీఈఓ కందర్ప్ పటేల్ మాట్లాడుతూ.. "భారతదేశ పారిశ్రామిక ప్రగతికి అవసరమైన ఇంధన మౌలిక సదుపాయాల నిర్మాణంలో వైజాగ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం అభివృద్ధికి మద్దతు ఇవ్వడమే కాకుండా, పెందుర్తి విశాఖపట్నం ప్రాంతంలో పెరుగుతున్న డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిమాండ్‌కు గ్రిడ్‌ను బలోపేతం చేస్తుంది" అని వివరించారు. ప్రస్తుతం విశాఖపట్నం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ పెద్ద ఎత్తున ఏఐ, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ల అభివృద్ధి, సబ్‌సీ కనెక్టివిటీ, లాజిస్టిక్స్, క్లీన్ ఎనర్జీ వంటివి రానున్నాయి. ఈ నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఈ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది. ఈ ప్రాజెక్ట్‌తో ఏఈఎస్ఎల్ తన నెట్‌వర్క్‌కు అదనంగా 1,582 సర్క్యూట్ కిలోమీటర్ల (ckm) ట్రాన్స్‌మిషన్ లైన్లు, 10,500 ఎంవీఏ ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యాన్ని జోడించనుంది. దీంతో కంపెనీ మొత్తం ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ 29,531 ckmకు, ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం 1,33,675 ఎంవీఏకు చేరుకుంటుంది.

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం..

## 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్‌యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

# రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదు: అభిజీత్ దీప్కే

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపనున్నప్పటికీ, మంత్రి తన పదవి నుంచి తప్పుకునే వరకు జంతర్ మంతర్ వద్ద సాగుతున్న నిరసనను విరమించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సంక్షోభానికి పరిష్కారం లభించాలంటే మంత్రి రాజీనామా ఒక్కటే ఏకైక మార్గమని దీప్కే మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు. "మేం వెనక్కి తగ్గేది లేదు, ఆయన రాజీనామా మినహా మరే ఇతర ప్రతిపాదనలకూ అంగీకరించం" అని ఆయన స్పష్టం చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీ ఆరోపణలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే సీజేపీ ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున తమ ఆందోళనలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు లభించడంతో లడఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించినప్పటికీ, ఆ నిర్ణయంతో తమకు సంబంధం లేదని సీజేపీ నేతలు తేల్చి చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి వైదొలిగే వరకు తమ ధర్నా కొనసాగుతుందని వారు వెల్లడించారు. ఈ క్రమంలోనే శుక్రవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, ఇతర ఉన్నతాధికారులతో సీజేపీ ప్రతినిధులు రెండో విడత చర్చలు జరపనున్నారు.

# మోదీ పేరెత్తితే రేవంత్‌కు కోపమెందుకు..?

హైదరాబాద్: 'మేము ప్రధాని మోదీని విమర్శిస్తే రేవంత్‌రెడ్డికి ఎందుకు కోపమొస్తోంది..? మోదీ తప్పు చేశారంటే ఉలుకెందుకు..? ప్రశ్నిస్తే యూత్ కాంగ్రెస్‌ను పంపించి ఎందుకు అడ్డుకుంటున్నారు' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'నీట్ పేపర్ లీకేజీపై రాహుల్‌గాంధీ దిల్లీలో కొట్లాడితే... సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో దాక్కున్నారు. దిల్లీలో విద్యార్థులను ఎలా కొడుతున్నారో ఆయన గమనించారా? తన వాళ్లకే ఆ పరిస్థితి ఎదురైతే ఊరుకుంటారా? దిల్లీదాకా వెళ్లి రాహుల్‌గాంధీతో కూర్చొని నిరసన వ్యక్తం చేసే ధైర్యం ఆయనకు లేదు. దేశమంతా ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రశ్నిస్తుంటే రేవంత్‌రెడ్డి మాత్రం కేసీఆర్, కేటీఆర్‌ని విమర్శిస్తారు' అంటూ ధ్వజమెత్తారు. నీట్ పేపర్ లీకేజీపై దిల్లీలో విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా భారాస విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టగా.. కేటీఆర్ నల్ల చొక్కాతో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత మేకిన్ ఇండియా అడిగితే భాజపా లీకిన్ ఇండియాను ఇచ్చిందని ఎద్దేవా చేశారు. 'యువతరం జవాబుదారీతనం కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తపడాలి. తరం మారుతోంది..స్వరం మారుతోంది. రాజ్యమా ఉలిక్కిపడు' అని హెచ్చరించారు.

*** ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారు..**

'ప్రధాని మోదీ కొరివితో తల గోక్కుంటున్నారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే పెట్టుకున్నారు. విద్యార్థులు మంత్రి పదవి అడగడంలేదు. న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నారు. యువత ఆలోచనా ధోరణి మారుతోంది. శ్రీలంకలో ఉరికించి ప్రభుత్వానికి పాతరేసింది. అలాంటి యువతరంతో పెట్టుకోవద్దు. ఈ తరం.. సీబీఐ, ఈడీ, ఐటీలకు భయపడేది కాదని ప్రధాని తెలుసుకోవాలి.

# హైడ్రా కమిషనర్ తీరు మారలేదు

హైదరాబాద్: ఒకే అంశానికి సంబంధించి మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు దాఖలైనా హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ తీరు మారలేదని హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. ''కోర్టు ధిక్కరణకు పాల్పడిన అధికారి దాఖలు చేసిన అఫిడవిట్‌లో కనీసం క్షమాపణ కోరకపోవడం ఆయన మొండివైఖరిని వెల్లడిస్తోంది. ఆయన ఇంతటి అహంకార ధోరణితో ఉన్నారు. ఒకవేళ ఆయనపై చర్యలను ఉపేక్షిస్తే చట్టం ముందు అందరూ సమానం అనే సూత్రం కనుమరుగవుతుంది. న్యాయస్థానం గౌరవప్రతిష్ఠలకు భంగం కలగడమేగాకుండా కోర్టు ఉత్తర్వులు అపహాస్యమవుతాయి. భూ వివాదంలో మళ్లీ జోక్యం చేసుకోబోమన్న హామీతోపాటు క్షమాపణ చెప్పి తీరాల్సిందే'' అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామం సర్వే నం.1, 2లలోని 40 ఎకరాల భూమిలో ఈనెల 17న హైడ్రా కూల్చివేతలు చేపట్టడాన్ని సవాలు చేస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ శుక్రవారం విచారణను కొనసాగించారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి హాజరై.. పిటిషనర్ల స్థలంలోకి హైడ్రా అధికారులు వెళ్లలేదని అన్నారు. ''కోర్టు ధిక్కరణ పిటిషన్‌లలో హైడ్రా అధికారులు న్యాయస్థానానికి ఇచ్చిన హామీకి విరుద్ధంగా వ్యవహరించారు. కోర్టు ఉత్తర్వుల అమలుకు ఆర్మీని రంగంలోకి దింపాలంటూ గురువారం ఇచ్చిన ఆదేశాలను కేవలం ఏజీ అభ్యర్థన మేరకు సంతకం పెట్టకుండా పెండింగ్‌లో పెట్టాం. హైడ్రాకు కోర్టు ఉత్తర్వులు అంటే కనీస మర్యాద లేదు. చట్టప్రకారం వ్యవహరించాలన్న ఉద్దేశం లేదు. కోర్టులు ఉత్తర్వులిచ్చాక ఆ స్థలంలోకి వెళ్లే హక్కు ఎవరిచ్చారు? ఏ అధికారంతో వెళ్లి నిర్మాణాలను కూల్చివేశారు? పోలీసు, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ.. మొత్తం యంత్రాంగం హైడ్రాను ఎందుకు ఆశ్రయిస్తోంది? ఇరిగేషన్, రెవెన్యూ చట్టాలు కొరల్లేకుండా అయిపోయాయి. కేవలం ఒక్క జీవో ద్వారా ఏర్పడిన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడి నుంచి వచ్చాయి? అలాంటప్పుడు అన్ని చట్టాలను రద్దు చేసి ఒక్క హైడ్రా చట్టాన్ని తీసుకువచ్చి అన్ని బాధ్యతలు అప్పగిస్తే సరి'' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలి

* **టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించారు. బంద్‌కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భూపాలపల్లి అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవి పటేల్ మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై విద్యార్థులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా అణచివేతకు పాల్పడటం సరికాదన్నారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న ఎన్‌టీఏ వ్యతిరేక ఉద్యమానికి సంఘీభావంగా జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ ఎన్‌టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా టీఆర్పీ ఆధ్వర్యంలో భారీ ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఆర్పీ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి గట్ల రాజన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, వ్యవసాయ శాఖ జిల్లా అధ్యక్షుడు పింగిడి శంకరయ్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రామ్‌చరణ్, గునికంటి విష్ణు, ప్రణీత్, శ్రీకాంత్, రాజేష్, రోడ్డ శ్రీనివాస్, నరేష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లిలో బీరన్న బోనాల ఉత్సవాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : మండల కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా కురుమ కులస్తులు శుక్రవారం బీరన్న బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ మహిళలు బోనాలను ఎత్తుకొని ర్యాలీగా బీరన్న ఆలయానికి చేరుకుని సమర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి, యాటపోతులతో బీరన్నకు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన నాయకుడు రాస ప్రశాంత్ మాట్లాడుతూ బీరన్న ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా పిల్లాపాపలతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కురుమ కులస్తులు రాస బిక్షపతి, రాస ఐలయ్య, కొడారి రాజు యాదవ్, మ్యాకల సమ్మయ్య యాదవ్, ఉడుత బుచ్చయ్య యాదవ్, రాస అయిలమ్మ, రాస సౌందర్య, రాస సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామవరం పట్టణ కేంద్రంలో మొక్క నాటి కొత్తగూడెం పట్టణ ప్రజల తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం హేమచంద్రపురంలోని అమ్మ అనాధ శరణాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ,అన్నదాన కార్యక్రమంలో ఆమె స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో డిష్ సునీత, మాదాసు పద్మ, పాషా, లచ్చిరాం, షరీఫ్, మనోజ్, పూర్ణ, కిరణ్, మహేష్, కేశవ్, రాజేష్, భరత్, సచిన్, సమీర్, సోహెబ్, షణ్ముఖ సాయి, అమన్, వేణు, స్థానిక నాయకులు , తదితరులు పాల్గొన్నారు .

## లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మంచాల శ్రీనివాస్ గుప్త, ఇమ్మడి శ్రీనివాస్ లకు సన్మానం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలు చేస్తూనే సమాజ సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య అన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ గా ఎన్నికైన మంచాల శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శిగా ఎన్నికైన ఇమ్మడి శ్రీనివాసులను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ వాసవి క్లబ్ ప్రెసిడెంట్, జోనల్ చైర్మన్ గా సేవలు అందిస్తున్న మంచాల శ్రీనివాస్ గుప్త, వాసవి ఎన్నారై క్లబ్ సెక్రటరీగా అనేక సంవత్సరాల నుండి పలు కార్యక్రమాలకు సహాయం చేస్తున్న వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారులు ఇమ్మడి శ్రీనివాసలను లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా నియమించడం హర్షణీయమని అన్నారు. ఈ నియామకం వారు చేస్తున్న సేవలకు గుర్తింపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెలిదె అంజయ్య, తప్పి గాంధీ, నవిలిపురి నరేందర్, కొండా శ్రీనివాసరావు, చందా రాజశేఖర్, వంగవేటి రమేష్, గుడిపాటి నాగేశ్వరరావు రామచంద్రయ్య శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మడేలయ్య స్వామి–సీతల దేవి విగ్రహ ప్రతిష్ఠాపనలో కీర్తిరెడ్డి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామంలో రజకుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి-సీతల దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సాంస్కృతిక విలువలు, భక్తి భావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, రాష్ట్ర నాయకుడు బట్టు రవి, జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్, నాయకులు దొంగల కుమార్, నాగరాజు, సురేష్, యాదగిరి, ఎర్ర రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

* **సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**
* **భూపాలపల్లి అర్బన్ సర్ ఇన్‌చార్జ్ వెంకీ యాదవ్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూపాలపల్లి అర్బన్ సర్ ఇన్‌చార్జ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకీ యాదవ్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి పట్టణంలో కొనసాగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఏ గొల్లపెల్లి అనిల్ కుమార్, బీఎల్ఓ లతో కలిసి ఓటరు జాబితా వివరాలను సమీక్షించారు. ఓటరు జాబితాలో పేరు లేనివారు, చిరునామా మారినవారు, అలాగే తాజాగా 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు వెంటనే తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితాలో చేరకుండా మిగిలిపోకూడదని వెంకీ యాదవ్ పేర్కొన్నారు. సర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఎలు, బిఎల్ఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బల్క్ ల్యాండ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

* **సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: జిల్లాలో బల్క్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో బల్క్ ల్యాండ్, రీసర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను గ్రామాల వారీగా సర్వే చేసి నివేదికలు సమర్పించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రీసర్వే పనులను మండలాల వారీగా జీపీఓల సమన్వయంతో నిర్వహించాలని, విధులకు హాజరుకాని లైసెన్స్‌డ్ సర్వేయర్లకు నోటీసులు జారీ చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీని ఆదేశించారు. భూ సర్వే జరుగుతున్న గ్రామాల్లో రైతులు సహకరించాలని, సర్వే వివరాలను టామ్‌టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

* **26,698 సాధాబైనామా దరఖాస్తులు పెండింగ్**

జిల్లాలో సాధాబైనామా కింద మొత్తం 39,300 దరఖాస్తులు అందగా, వాటిలో 26,698 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెండింగ్ దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

* **ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 83 శాతం ఆన్‌లైన్ నమోదు పూర్తయిందని తెలిపారు. టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో 99 శాతం పూర్తికాగా, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 70 శాతం మాత్రమే పూర్తయిందని, ఈ నెలాఖరులోగా వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీఆర్వో వసంతకుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమకుమారి, ఆర్డీఓ హరికృష్ణ, ఈ సెక్షన్ పర్యవేక్షకుడు హరిహర ప్రసాద్, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ అవకతవకలకు బాధ్యత వహించి కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

* **జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మట్టేవాడ సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ డిమాండ్ చేశారు. నీట్ సమస్యలపై ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని వారు ఆరోపించారు. విద్యార్థుల మరణాలకు దారితీసిన పరిస్థితులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని తెలిపారు. బంద్‌కు సహకరించిన విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు ఉల్లేరావు బన్నీ, జిమ్మడ సాయిరాం, భూక్య నవీన్, కిషోర్, వినోద్, సాత్విక్, అక్రమ్ పాషా, జంపుల రాజేష్, జంపుల చందు, గునిగంటి అజయ్, పైసా సిద్ధు, తాడిచెట్టు అక్షయ్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ లో బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గర్భిణీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా రాజకీయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు శేఖర్ గౌడ్, యాదయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, పరమేశ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, పర్వతాలు యాదవ్, శ్రీకాంత్, అత్తర్ పాషా, మెట్టు మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో 'గ్రీన్ ఛాలెంజ్'లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో, యువతకు ఉద్యోగావకాశాల కల్పనలో కేటీఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు నికితారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకులు ఎండీ అలీమ్‌ఖాన్, అంకారి ప్రకాష్, పోత వెంకటస్వామి, కలికోట దేవేందర్, తడకల రమేష్, అడప మల్లయ్య, అన్నమనేని రమేష్, సిరంగి రవీందర్, ఎండీ సల్మాన్‌ఖాన్, వార్డు సభ్యురాలు లావణ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* **విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : విద్యుత్ వినియోగంలో ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ సూచించారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలోని రేగొండ సెక్షన్ నిజాంపల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రమేష్ గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ లైన్లకు సమీపంలో సంచరించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనధికారిక విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని సూచించారు. విద్యుత్ వ్యవస్థలో ఏవైనా లోపాలు, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం గ్రామస్థులు తమ విద్యుత్ సమస్యలను ఎస్ఈ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. విద్యుత్ ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

* **ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా వివిధ విద్యార్థి సంఘాల పిలుపుమేరకు విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ అన్నారు . పలు పాఠశాలలో కాలేజీలు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు ప్రకటించాయి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరపడంతో పాటు మంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ , వంశీ ,గణేష్ , తదితరులు పాల్గొన్నారు

# చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గానికి అభినందనలు



భూపాలపల్లి నియోజకవర్గం , ప్రజా స్ఫూర్తి : శాయంపేట మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. నూతన అధ్యక్షుడు బాసని ప్రకాష్, ఉపాధ్యక్షుడు దిడ్డి రమేష్, కార్యదర్శి వనం దేవరాజ్, కోశాధికారి బాసని నవీన్, డైరెక్టర్ వాల్పదాసు స్వరూపలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు ఉప్పురాజు సంజీవ్, రాజశేఖర్, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత శాకంబరి ఉత్సవం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి కరువు లేకుండా ప్రజలు సంతోషంగా ఉండాలని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శాకంబరి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు సింగిరికొండ సురేందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నాడు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని పలు రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరణ చేయడంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణం, వాసవి మాత పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కోశాధికారి పోలా రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు సింగిరికొండ రవీందర్, గుండా శ్రీధర్, సహాయ కార్యదర్శి తల్లాడ సోమయ్య, పసుపర్తి కృష్ణమూర్తి, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మహా వారాహి అలంకారంలో విజయ దుర్గ అమ్మవారి దర్శనం



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఆషాఢ మాస వారాహి గుప్త నవరాత్రుల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలో బతుకమ్మ కుంట వద్ద విజయదుర్గ అమ్మవారు మ హా వారాహి అలంకారంలో భక్తులకు ది వ్య దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించ గా, మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో అర్చకులు రామగిరి నాగభూషణశర్మ, బీజేపీ నా యకులు దూసరి శివకృష్ణ, సీనియర్ నాయకులు పిట్టల సత్యం,ఆంజనేయు లు, మహేష్ తదితరులు పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి : బీజేపీ



జనగామ,ప్రజాస్ఫూర్తి : బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్య క్షులు ఎల్లబోయిన హరీష్ అధ్యక్షతన నిర్వహించిన "ఫీజుల బకాయి - బీజేపీ లడాయి" పోస్టర్‌ను బీజేపీ జిల్లా అధ్య క్షులు సౌడ రమేష్ శుక్రవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌ల కింద సుమారు రూ.15 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిల వల్ల లక్షలాది మంది పేద వి ద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదురు కుటున్నయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని,లేక పోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ రాజ్ యాదవ్, ఉడుగుల రమేష్, చింత కింది సంతోష్, ఈర్ల నవీన్, దండబోయి న కుమార్, రాఫతర్ సింగ్, వెంకటేష్, జీవన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు

* **రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు.ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ (ఎన్ఎస్పీ) కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది. ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది. రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల



నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట మండలంలో
# రూ.1.15 కోట్లతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి : శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.1.15 కోట్లతో మంజూరైన సీసీ రోడ్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. గట్లకనపర్తి, సూరంపేట, కొత్తగట్టు, సింగారం, గోవిందపూర్, పెద్దకోడేపాక, జోగంపల్లి, మైలారం, శాయంపేట, పత్తిపాక, ప్రగతి సింగారం, నేరేడువెల్లి, గంగిరేణిగూడెం తదితర గ్రామాల్లో రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారుల అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల



అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి గ్రామానికి రూ.5 లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. మౌలిక సదుపాయాల కల్పన, ఇతర సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

* **సీఎస్ సంజయ్ జాజు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటల వైవిధ్యీకరణ, సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మార్కెట్



ధోరణులను పరిగణనలోకి తీసుకుని పంటల వైవిధ్యీకరణను అమలు చేయాలని సూచించారు. సుమారు 30 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పరిస్థితులు మెరుగుపడే అవకాశాలు తక్కువగా ఉన్నందున అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి జిల్లాలో అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని, అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హుస్నాబాద్ ప్రభుత్వ వైద్య సిబ్బంది వినూత్న నిరసన

* **రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.**
* **ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటి నిరసన తెలిపిన సిబ్బంది**

హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ప్రభుత్వ వైద్య సేవల్లో కీలక భూమిక పోషిస్తున్న వైద్య విధాన పరిషత్‌లో రెగ్యులర్ కమిషనర్‌ను వెంటనే నియమించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వైద్యాధికారులు ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. వైద్య విధాన పరిషత్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర పిలుపు మేరకు "మొక్కలు నాటుదాం. మనవి చేద్దాం" కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి ప్రభుత్వానికి తమ ఆవేదనను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి



మెడికల్ సూపర్నెంట్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. "రెండు నెలలుగా మా సమస్యలను వినిపించుకునే అవకాశం లేదు. రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో ఆసుపత్రుల పనితీరుపై పర్యవేక్షణ తగ్గిపోవడమే కాకుండా వైద్యులు, నర్సింగ్ పారామెడికల్, మినిస్టీరియల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వ్యక్తిగత, సర్వీస్ సంబంధిత సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాల్సి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి. రమేష్ రెడ్డి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రమాదేవి టీవీవీఎంఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నర్సింహులు, హెడ్ నర్స్ భారతితో పాటు వైద్యులు, నర్సింగ్ పారామెడికల్, మినిస్టీరియల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల ఆకస్మిక దాడి

* **8 మంది అరెస్ట్.. రూ.5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకాని గ్రామ శివారులో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో చింతకాని గ్రామ శివారులో ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన మరో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అరెస్టు చేసిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాటారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. పరారీలో ఉన్న నిందితుడిని గుర్తించి అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

# పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నాము



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పథకాలకి నిధులు మంజూరు చేయవలసిందిగా ఇటీవల హైదరాబాదులో సిడిఎంఏ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం ఐదో వార్డు దురాజ్ పల్లిలో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా అభివృద్ధి పథకాలను అమలు చేస్తామని అన్నారు. విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధికి పథకాలు అమలు చేస్తామని చెప్పారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని, రోడ్లపై చెత్త వేయవద్దని, మున్సిపాలిటీ వాహనానికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ ఇ ప్రణయ్ కుమార్, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రు నాయక్, కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, లింగా నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, తిరుమలేష్, పల్సా ఉపేందర్, పటాన్ నబికాంత్, కొత్తపల్లి వెంకన్న, జాబిద్ మియా, మొండి కత్తి జానయ్య, అంతాని లింగయ్య ,ఆలీ, సుజాత, ఉమా తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ.... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

* **అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఎల్నినో దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల అవగాహనపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామం వారీగా త్రాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి పొదుపుపై అవగాహన కల్పించి, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నీటి వనరులలో నీరు వృధా, మళ్లింపు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. త్రాగునీటిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని, వచ్చే జూన్, జూలై వరకు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, వివో



భవనాల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఫామ్ పాండ్ ల గుర్తింపు చేయాలని, సూచించిన లక్ష్యం మేరకు ఫామ్ పాండ్ ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఇరిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్ఈ మిషన్ భగీరథ శేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడివో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొచ్చెర్ల సురేష్‌ను సన్మానించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు విద్వాన్ డాక్టర్ కొచ్చర్ల సురేష్ కుమార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘనంగా సత్కరించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక సింగరేణి అధికారిక గెస్ట్ హౌస్‌కు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్‌ల సమక్షంలో కొచ్చెర్ల సురేష్ కుమార్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు అందించిన ధృవీకరణ పత్రాన్ని భట్టి చేతులమీదుగా సురేష్ అందుకున్నారు. ఆధ్యాత్మిక రంగంలో సురేష్ అందిస్తున్న విశేష సేవలకుగాను ఈ రికార్డు సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గౌరవం తీసుకువచ్చినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత పెన్షన్ కోసం చలో హైదరాబాద్




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ ఆగస్టు 23 తేదిన నిర్వహించనున్న చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ కు ఉద్యోగులు భారీగా తరలిరావాలని సభను విజయవంతం చేసి, పాత పెన్షన్ సాధించుకునే దిశగా కలిసి నడవాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,కోశాధికారులు పూసపాటి నాగముని,కొప్పుల నాగరాజు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి మాట్లాడుతూ ఉద్యోగ అనంతరం ప్రతి వ్యక్తికి ఆహార భద్రత, ఆరోగ్య భద్రత,సామాజిక భద్రత పొందడం ప్రాథమిక హక్కు అని పెన్షనర్ గా ఆత్మగౌరవాన్ని నిలబెట్టే కనీస బాధ్యత ప్రభుత్వానిదేనని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు హరినాయక్,మండల విద్యాశాఖ అధికారి శీలం వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, మండల,జిల్లా భాద్యులు మేకల కుమార్, గునిగంటి శ్రీను, మధు, సూర్య తేజ,డబ్బ నరేష్, కృష్ణయ్య, బాలు,విజయ్, మాధవి, నవీన, లక్ష్మి, సుజాత, సుశీల, ప్రతిభ, రాజకుమారి,శివరంజని, సంగీత, సువర్ణ, మౌనిక సాయికుమార్, రవీందర్, రాములు, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులు ఎవరైనా సరే వదిలిపెట్టం

*** ఇంధన్ పెల్లి రేంజ్ అధికారి జి.లక్ష్మీనారాయణ**




ప్రజాస్ఫూర్తి ,జన్నారం : జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇందన్ పల్లి సౌత్ బీట్ లో 4 టేకు చెట్లు అక్రమ నరుకుళ్లకు గురి ఐనవి, వీటిలో రెండు గాలికి పడిపోయినవి అని ఒకటి కాలిపోయిందని, వీటి విలువ సుమారు 60000 రూపాయలు వరకు ఉంటుందని ఇంధన్ పల్లి రేంజ్ అధికారి జి లక్ష్మీనారాయణ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి అక్రమ చెట్లు నరికిన వారిగురించి విచారిస్తున్నామని చెట్లను నరికిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఇట్టి చెట్ల నరికివేత లో తమ అటవీ శాఖ సిబ్బందికి ఎవరికైనా సంబంధం ఉంటే అట్టివారిపైన శాఖ పరమైన చెర్యలు తీసుకుంటామని అని అన్నారు. అటవీ శాఖ వారు అక్రమ ఇసుకను, అక్రమ కలప రవాణాను నివారిస్తున్న సందర్భంలో కొందరు కావాలని చిన్న చిన్న వాటిని పెద్ద తప్పిదముగా చూపుతున్నారు అని,కనుక అటవీ శాఖ కు ప్రజలు సహకరించగలరనీ కోరారు.

# యూనియన్ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : యూనియన్ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆర్థిక స్వాలంబన సాధించాలని యూనియన్ బ్యాంకు సీజీఎం, జోనల్ హెడ్ ఎం. రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని యూనియన్ బ్యాంకును ఆధునికరించి, పునరుద్ధరించిన సందర్భంగా బ్యాంకు సేవలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం గంటి కమలాకర్, ఏడీఎం సర్వేష్,బ్రాంచి మేనేజర్ సునంద, సుధాకర్,రవీందర్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

*** అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**




కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రధానోపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. తరగతి గది బోధనలో వినూత్న విధానాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా బోధన, డిజిటల్ లిటరసీ అభివృద్ధి, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికలను సమర్థంగా వినియోగించాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ అబ్దుల్ లతీఫ్, కమ్యూనిటీ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు హనుమంతు, ప్రబోధ్ నటరాజ్, అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

*** జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదిక ను కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలన్నారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వార్షిక నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర చర్యలు అవసరమైన చోట్ల యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారులపై పార్కింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రెడ్‌జోన్ ప్రాంతాల్లో మాత్రం వీధి వ్యాపారాలను అనుమతించరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్ఏడి డి.ఆర్.ఎం.ఎస్ హరి బాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఢిల్లీలో జంతర్,మంతర్ వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసుల తో కొట్టించి ఒక విద్యార్థిని మరణానికి కారణమైన పోలీస్ ఉన్నత అధికారులను శిక్షించాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పాట్ల మధు, పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్ ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా మహబూబాబాద్ లో మెడికల్ కాలేజ్ ,జేఎన్టీయూ, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలను విద్యార్థి సంఘాలు సంపూర్ణంగా బంద్ చేయించారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందీశ్వర్, గౌతమ్, ప్రవీణ్ ఐక్య విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు వెంకటేష్, సాయికుమార్,బల్లం చంటి దూదికట్ల వంశీ, నవీన్, జస్వంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి

*** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్.**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సంక్షేమ పథకాల్లో పద్మశాలీలకు ప్రత్యేక స్థానం కల్పించడానికి కృషి చేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. శుక్రవారం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న ఆధ్వర్యంలో పద్మశాలీల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు,మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మృతి వనానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని,ప్రతి మండలానికి పద్మశాలి సంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో నిబంధనలను సడలించి బొంబాయి ,భీమండి ,సూరత్ కు బ్రతకడానికి పోయిన చేనేత కార్మికులకు ఇండ్ల మంజూరుతో పాటు పింఛన్లను అందజేయాలని కోరారు.అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపునకు పద్మశాలీల కృషి ఎనలేనిదని పద్మశాలీల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి,పెండెం రమేష్ ,కూరపాటి వెంకటేశ్వర్లు , చలమల్ల.నారాయణ,చెన్నూరు విజయ లక్ష్మీ,పట్టాభి లక్ష్మయ్య,కొండబత్తిని జగదీశ్వర్, కేసముద్రం మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,శ్రీరాములు కాముని ,కుమార స్వామి, చలమల్ల నాగేశ్వరరావు ఇనుగుర్తి. మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు.పురుషోత్తం, కొండి సాయికిరణ్ ,పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండ బత్తిని రవి కుమార్ , అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# గల్ఫ్ స్నేహితుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం మండలంలోని చర్లపల్లి గ్రామం గల్ఫ్ దేశాలలో కలిసి పని చేసే స్నేహితులంతా తమ తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తమ స్నేహితుని కుటుంబానికి చర్లపల్లి గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆర్థిక సాయం అందజేశారు. గల్ఫ్ దేశంలో ఎన్నో సంవత్సరాలు తమతో కలిసి పని చేసిన పంచరపుల శ్రీనివాస్ ఇటీవల స్వగ్రామానికి వచ్చిన సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గల్ఫ్ స్నేహితులంతా తీవ్ర దిగ్భ్రాంతికి లోనై శోకసముద్రంలో మునిగిపోయారు. క్లిష్ట పరిస్థితులలో తమ స్నేహితుని కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో గల్ఫ్ స్నేహితులు అందరూ కలిసి 60 వేల ఐదువందల రూపాయలు రూపాయలను సేకరించి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మధ్య నుంచి శ్రీనివాస్ శాశ్వతంగా దూరమైన కూడా ఆయన కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ సహాయ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క గల్ఫ్ స్నేహితులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసరంలో అందించిన చేయూతనే నిజమైన స్నేహానికి, మానవత్వానికి నిర్వచనం అని వారు అన్నారు.

# జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: అన్నిదానాల కంటే అన్నదానమే గొప్పదని 14వ వార్డు కౌన్సిలర్ గాలి సాయికిరణ్ అన్నారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద బాటసారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం గొప్ప పుణ్యకార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హజారి ప్రదీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజురా గ్రామంలో రామాలయానికి 50 లక్షల నిధులు

*** మంజూరు పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే పటేల్**



నిర్మల్, ప్రజాస్ఫూర్తి : లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో రామాలయ నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని,టెండర్ ప్రక్రియ సైతం పూర్తి అయిందని ఎమ్మెల్యే పవార్లో రామరావ్ పటేల్ తెలియజేశారు.. భైంసా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో రాజురా గ్రామస్తులకు మంజూరు పత్రాన్ని అందజేసినా సందర్భంగా అయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు చెప్పారు.. కార్యక్రమం లో బిజెపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిష్టాపురం నుండి మామిడి గుండాల రోడ్డు వెయ్యాలని ప్రజల విజ్ఞప్తి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కిష్టాపురం నుండి మామిడి గుండాల వెళ్లే రహదారి చిన్న వర్షానికి కూడా బురదమయంగా గుంతలు పడి ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కాచనపల్లి సర్పంచ్ శ్రీయలం రేవతి దృష్టికి తీసుకెళ్లగా ఆ రోడ్డును పరిశీలించిన సర్పంచ్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి రోడ్డుని చేపిస్తామన్న సర్పంచ్ కాచనపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పర్షిక రాజు,బానోత్ రాంబాబు,నునవత్ కిషన్,బానోతు పవన్, నునవత్ శాంతి, నునవత్ జ్యోతి పాల్గొన్నారు.

# గీత కార్మికులు చైతన్య బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర" రాష్ట్ర బస్సు యాత్ర పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమ్మి ఫౌండేషన్ చైర్మన్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికుల హక్కుల పరిరక్షణ, గీత వృత్తి అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు,గీత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన రూ.4,000 పెన్షన్, ప్రమాద మరణ ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంపు, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్, అలాగే వృత్తి నిర్వహించే ప్రతి గీత కార్మికుడికి 'కాటమయ్య రక్షణ కవచం' వంటి సంక్షేమ హామీలను ప్రభుత్వం త్వరితగతిన అమలు చేసి గీత కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.అదేవిధంగా,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, ప్రభులింగం గౌడ్, వి. వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో బాధితులకు న్యాయం చేయాలి

*** అధికారులు స్పందించాలని వినతిపత్రం సమర్పణ..**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్-కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వివాదాస్పదంగా మారాయి. రహదారి విస్తరణ కారణంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక ఇళ్లు, ప్రహరీ గోడలు, ఖాళీ స్థలాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా రహదారి పక్కనే నివాసముంటున్న తమ ఒక్క గూడు కళ్లముందే కూలిపోతుంటే తట్టుకోలేని పరిస్థితి నెలకొందని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో రహదారి సెంటర్ పాయింట్ నుంచి 33 అడుగుల వరకు మాత్రమే స్థల సేకరణ జరుగుతుందని మార్కింగ్ చేసిన అధికారులు, ప్రస్తుతం 40 అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేపడుతున్నారని ఆరోపించారు. ఈ మార్పు ఎందుకు జరిగిందో స్పష్టత ఇవ్వాలని, ముందుగా ఇచ్చిన మార్కింగ్ ప్రకారమే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రం సమర్పించిన బాధితులు రాజ్‌కుమార్, వెంకట్ రెడ్డి, సీహెచ్. విమల, రాజిరెడ్డి, రాజశేఖర్, చాడ శ్రీధర్ రెడ్డి, కోవి నాగేశ్వర్ రావు, విజయ్ కుమార్, గంధం సుధాకర్ రెడ్డి సూరంపల్లి ధనుంజయ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మి, కొండూరు శ్రీకాంత్, కొయ్యడ బంటి, ప్రతాప్, చంద్రయ్య, కొత్తపల్లి అంజయ్య, గడ్డం సంపత్, కవ్వ రాఘవరెడ్డి తదితరులతో పాటుమద్దతుగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి బత్తుల జగ్జీవన్ తిరుపతి నాయక్,సీపీఐ నాయకులు జనగాం రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం

*** అంగన్వాడి కార్యకర్తల, బిఎల్వోల నిరసన**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ఇటీవల కొడంగల్‌లో జరిగిన ఒక సమావేశంలో సి .యం . రేవంత్ రెడ్డి బీఎల్ఓల పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఎల్ఓలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము మహిళలమై ఉండి ఎన్నో బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నా తమను అవమానించేలా మాట్లాడటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎల్ఓల పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఎల్ఓలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ శుక్రవారం నల్గొండ ఆర్ .డి .ఓ . కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమం లో అంగన్ వాడి వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు జివి రమణ, కార్యదర్శి సునీత , నాయకురాళ్లు శశికళ , పుష్ప కళ, సరోజ ,కడారి కవిత ,మౌనిక , రాములమ్మ ,రాజ్యం , అరుణ ,ఉష శ్రీ ,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం పై అపోహలు వీడి యువత ముందుకు రావాలి

**: మోకు కనుకరెడ్డి..**



జనగామ, ప్రజాస్ఫూర్తి : రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినంత గొప్ప సేవ అని, యువత రక్త దానం పై ఉన్న అపోహలను వీడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సీపీ ఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకా రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే ఏసీ రెడ్డి నరసింహారెడ్డి 35వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం లో రక్తదాన శిబిరం నిర్వహించారు.పట్ట ణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోకు కనుకరెడ్డి మాట్లాడుతూ, ఏసీ రెడ్డి నరసింహారెడ్డి భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి పేదల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా ఉద్యమాలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ యువత పాల్గొనాలని సూచించారు. శిబిరంలో 20 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసు పత్రి రక్తనిధి ఇన్‌చార్జి మోర్తాల దివ్య మాట్లాడుతూ, రక్తదానం వల్ల ఆరోగ్యా నికి ఎలాంటి హాని ఉండదన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను వీడి స్వచ్ఛందంగా ముం దుకు రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, సింగారపు రమేష్, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, ఎండీ అజారుద్దీన్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగొని సుమ తదిత రులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం భాగంగా శుక్రవారం శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మొక్కలను నాటి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*** మత్స్య సొసైటీ అధ్యక్షులు జంగం నాగరాజు**



నాగర్ కర్నూల్ , ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం గ్రామీణ మత్స్యకారుల జీవన విధానం, వారి ఆర్థిక ప్రగతికి తొలి ప్రాధాన్యతనిస్తూ నిర్విరామంగా కృషి చేస్తుందని వెన్న చర్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జంగం నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం వెన్న చర్ల గ్రామంలో శుక్రవారం సొసైటీ భవనం నందు మత్స్యకారులను ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు జంగం నాగరాజు, జంగం శేఖర్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా" ఒకే గుర్తింపు ఒకే వేదిక బహుళ ప్రయోజనాలు " నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి డిజిటల్ బాట సులభతరంగా అర్థవంతంగా, ఉపయోగకరంగా ఉన్నదని, సొసైటీ లో ఉన్న సభ్యుల తో పాటు సభ్యత్వం లేని వారు కూడా 20 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలలందరు ఎన్ఎఫ్డిపీ లో ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి అవకాశం ఉన్నదని అన్నారు. డిజిటల్ గుర్తింపు ద్వారా" రిజిస్ట్రేషన్ అనంతరం ప్రతి మత్స్యకారునికి ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎన్ఎఫ్డిపీ గుర్తింపు సర్టిఫికెట్ తక్షణమే అందించడం ఉపయోగకరమన్నారు. ప్రతి మత్స్యకారునికి "ఆర్థిక సహాయం బ్యాంకు రుణాలు " బ్యాంకు రుణాలు సులభంగా, సంస్థాగత రుణాలు, మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ లభ్యత కూడ చేకూరును. అక్వి కల్చర్ బీమా సదుపాయం, ప్రమాద భీమా, సాంకేతిక శిక్షణఅందించడం ఎన్ఎఫ్డిపీ యొక్క ప్రయోజనాలను సభ్యులకు సూచించారు. తద్వారా మత్స్యకారుల నుండి అపూర్వమైన స్పందనతో సభ్యులు ఎన్రోల్మెంట్ అధిక సంఖ్యలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు గడ్డి గోపుల సలేశ్వరం, కమిటీ పెద్దలు డబ్బా లింగన్న, పెద్ద మశన్న, గేరినాగులు, డబ్బా పర్వతాలు, మహిళా మత్స్యకారులు బేబీ, ఎల్లమ్మ వెంకటమ్మ, మహిళా సభ్యులు,కమిటీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మౌలిక సేవలపై వీడియో కాన్ఫరెన్స్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనుల పురోగతి, పనులు సకాలంలో పూర్తిచేయడం, నాణ్యతా ప్రమాణాలు పాటించడం, యూనిఫామ్ పంపిణీకి అవసరమైన చర్యలపై, కాలానుగుణ పరిస్థితులు, వర్షాలు, వ్యవసాయ పరిస్థితులు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సేవలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాముల కుట్టు పంపిణీ త్వరితగతిన చేయాలని, పంట మార్పిడి, ఉద్యానవన పంటలు సాగు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ పురుషోత్తం,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఏఓ విజయచంద్ర, డిఎస్హెచ్ఓ జి. మరియన్న, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు , ఎస్టీ సంక్షేమ అధికారి దేశీ రామ్ నాయక్, బిసి, సాయి శ్రీజ, మైనార్టీ, నాగలక్ష్మి , డిపిఓ రేవంత్, సంక్షేమ అధికారులు, డిసిఓలు, ఆర్సిఓలు, మెప్మా ప్రాజెక్ట్ డిపిఎం విజయ, డివిజనల్ పంచాయతీ అధికారులు స్వరూప, పుల్లరావు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత శుభ్రతతో పాటు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*** హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండు లక్ష్మి**

హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్మన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 4 వ వార్డు లో సఫాయి అప్నా భీమారీ బగావో అనే కార్యక్రమము చేయడం జరిగింది. చైర్పర్సన్ మరియు కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఎస్ ఏ ఏ బి కార్యక్రమం గురించి అవగాహన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని పాత టైర్లలో కుండ లలో రంజాన్లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని డయేరియా, డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని స్వచ్ఛతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కొండ రజిత,పిల్లి తిరుపతి ,వైద్యం కిరణ్, బోలిశెట్టీ రాజు కేశవేని రమేష్ చెన్నవేణి అనూష బత్తుల స్వరూప,బొల్లి శీను శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, జవాన్ సారయ్య,శ్రీకాంత్ ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికాలోని 'పెడ్డీ స్కూల్' విద్యా నమూనాపై

# టీడీఫ్ ఇండియా అధ్యయనం

*** తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ టీడీఫ్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ ఎం.వి. గోనా రెడ్డి వెల్లడి.**

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలు, విద్యా సంస్థల నిర్వహణ కార్పొరేట్ సంస్థాగత దాతృత్వంపై అధ్యయనంలో భాగంగా అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం, హైట్స్‌టౌన్‌లో ఉన్న ప్రముఖ 'పెడ్డీ స్కూల్' విద్యా విధానంపై తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ (టీడీఫ్ ఇండియా చాప్టర్ ఛైర్మన్, కొమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎం. వి. గోనా రెడ్డి ప్రత్యేక వివరాలను వెల్లడించారు. భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణలో విద్యా సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం మరియు విద్యాదాతృత్వ కార్యక్రమాలకు తోడ్పడేలా ప్రపంచస్థాయి అత్యుత్తమ పద్ధతులను పరిచయం చేయడమే ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. 160 ఏళ్ల చారిత్రక నేపథ్యం 1864లో 280 ఎకరాల విస్తీర్ణంలో స్థాపించబడిన ఈ సంస్థ, అమెరికాలోని అత్యుత్తమ స్వతంత్ర కోఎడ్యుకేషనల్ బోర్డింగ్ పాఠశాలల్లో ఒకటిగా పేరుగాంచిందన్నారు. చారిత్రాత్మక దాతృత్వం - 100% ఉచిత ఆర్థిక సాయం: 1993లో పూర్వ విద్యార్థి వాల్టర్ హెచ్. అన్నెన్‌బర్గ్ అందించిన 100 మిలియన్ డాలర్ల చారిత్రాత్మక విరాళంతో విద్యా దాతృత్వంలో నూతన అధ్యాయం మొదలైంది. ప్రస్తుతం $400 మిలియన్లకు పైగా నిధులతో నడుస్తున్న ఈ సంస్థ, ప్రవేశం పొందిన విద్యార్థుల కుటుంబాల ఆర్థిక స్థితిని బట్టి 100% ఆర్థిక సాయాన్ని అందిస్తోంది.వ్యక్తిగత శ్రద్ధ & పరిశోధన: ఇక్కడ ప్రతి 8 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు (8:1 నిష్పత్తి) అందుబాటులో ఉంటారు. సైన్స్, ఏషియన్ స్టడీస్, ఆర్ట్స్ విభాగాల్లో విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే యూనివర్సిటీ ప్రయోగశాలల్లో పరిశోధనలు చేసే వెసులుబాటు ఉంది. ప్రపంచ స్థాయి క్రీడలు & వసతి: 18 హోల్ గోల్ఫ్ కోర్స్, ఇండోర్ అక్వాటిక్ సెంటర్, మెర్సర్ లేక్‌పై బోట్‌హౌస్ వంటి ఆధునిక వసతులు ఉన్నాయి. 90% మందికి పైగా ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే నివసిస్తూ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటారు.

*** ప్రసిద్ధ యూనివర్సిటీల్లో ప్రవేశాలు:**

హార్వర్డ్, ప్రిన్స్‌టన్, స్టాన్‌ఫోర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రపంచ ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ఈ పాఠశాల విద్యార్థులు ఏటా ఉన్నత చదువులకు ఎంపికవుతున్నారు.

*** మన విద్యా వ్యవస్థకు అంతర్జాతీయ ప్రమాణాలు అవసరం**

పెడ్డీ స్కూల్ వంటి అంతర్జాతీయ విద్యా సంస్థలు నాణ్యమైన బోధనతో పాటు నిధుల సమీకరణ, దాతృత్వం , విద్యార్థుల సమగ్ర వికాసానికి అద్దం పడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగం, ఉచిత శిక్షణా కేంద్రాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తున్న ఈ తరుణంలో, నాణ్యమైన విద్యను అందరికీ ఉచితంగా/తక్కువ వ్యయంతో అందించడంలో గ్లోబల్ సంస్థలు అనుసరిస్తున్న నమూనాలు మన విద్యావేత్తలకు, పాలకులు , దాతలకు ఎంతో మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయలను వెంటనే విడుదల చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : విద్యార్థులకు రావాల్సిన రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా చేపట్టిన "ఫీజు బకాయి - బీజేపీ లడాయి" రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సంబంధించిన పోస్టర్‌ను మహబూబాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దిడ్డి మహేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరోజిని పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి లక్షలాది మంది విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ యువ మోర్చా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు రామచంద్రరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం అశోక్, పద్మ, సతీష్, ఇందు భారతి, అశోక్, బాలు, శ్రీదేవి, శ్యామ్, పవన్ కళ్యాణ్, గణేష్, శ్రావణ్, ప్రేమ్ సాగర్, రుకేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



జనగామ,ప్రజాస్ఫూర్తి : డీసీపీ రాజా మ హేంద్ర నాయక్, ఇన్‌చార్జి ఏసీపీ భీమ్ శర్మ తో కలిసి శుక్రవారం పట్టణం లోని పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వ హించారు. తనిఖీ లో భాగంగా స్టేషన్ రిసెప్షన్ ను పరిశీలించిన డీసీపీ, కొత్తగా వచ్చిన పిటిషన్లు, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిని సమీక్షించారు. అనంతరం జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్‌లు, వివిధ రిజిస్టర్లు, పెండింగ్ కేసుల దర్యాప్తు ఫైళ్లు, ఇతర అధికారిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అ దేవిధంగా పోలీసు సిబ్బంది వ్యక్తిగత కి ట్లు, పరేడ్, లాఠీ డ్రిల్, క్రమశిక్షణ, బీట్ పోలీసింగ్, పెట్రోలింగ్, పెట్రోకార్ నిర్వ హణ, స్టేషన్ పరిశుభ్రత, ఆయుధాల నిర్వహణ, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పోలీసింగ్ సేవలు అందించేందుకు ప్రతి ఫిర్యాదును వెంట నే నమోదు చేసి, నిర్ణీత గడువులో పరి ష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడంతో పాటు పెండిం గ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయా లని, బీట్ పోలీసింగ్‌ను మరింత బలో పేతం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహ రిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించా లని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీ లో సీఐ సత్యనారాయణ రెడ్డి,ఎస్ఐలు భరత్, రతీష్, చిన్నకేశవులు, నర్సయ్య తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాసర వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు జిల్లా ఎస్పీ ని ఆహ్వానించిన ఆలయ అధికారులు



నిర్మల్, ప్రజాస్ఫూర్తి : బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ బాసర ఆలయ ఈఓ అంజనీ దేవి, స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ఉప ప్రధానాచార్యులు శ్రీపాద్ దీక్షితులు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు జిల్లా ఎస్పీకి వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి, వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆధ్యాత్మిక, వైదిక విశిష్టతను వివరించారు. ఉత్సవాలకు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ వారి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ఆలయ అధికారులు, వేద పండితులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జనగామ మోడల్

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల.**

హైదరాబాద్/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కలెక్టర్, డీడీఎంఏ చైర్‌పర్సన్ సందీప్ కుమార్ ఝా రూపొందించిన "తెలంగాణ వ్యవసాయ అత్యవసర & ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక - వానాకాలం 2026 హ్యాండ్‌బుక్‌ను రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా లో ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్ర మాన్ని మంత్రి అభినందిస్తూ, రైతులకు శాస్త్రీయ సూచనలతో రూపొందించిన ఈ హ్యాండ్‌బుక్ ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పుస్తకాన్ని రూపొందించిన కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝాను ప్రత్యేకంగా అభినం దించారు. హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శ కాల మేరకు జిల్లాలో 35 శాతం వర్షాభా వం వల్ల వరి, పత్తి సాగులో ఏర్పడిన 52,435 ఎకరాల లోటును ప్రత్యామ్నా య పంటల సాగుతో భర్తీ చేసేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ చేపట్టిం ది. ఇందులో మొక్కజొన్న, కందులు, మినుములు, పెసర్లు, జొన్నలు, కూర గాయలు తదితర పంటల సాగును ప్రో త్సహిస్తున్నారు. ఆగస్టు 31 నాటికి ల క్ష్యాలను పూర్తి చేసేలా అధికారులు గ్రా మాల వారీగా ప్రణాళికలు రూపొందిం చాలని కలెక్టర్ ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవసర మైన విత్తనాలు, సాంకేతిక సూచనలు అందించి ప్రత్యామ్నాయ పంటల సాగు ను వేగవంతం చేయాలని సూచించారు. హ్యాండ్‌బుక్ ఆవిష్కరణ కార్యక్రమం లో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషన ర్ (ఏపీసీ), వ్యవసాయ శాఖ సంచాల కులు బి.గోపి తదితరులు పాల్గొన్నారు.

# లాఠీచార్జ్ కు బాధ్యత వహిస్తూ.. ప్రధాని మోదీ రాజీనామా చేయాలి

**: తగరం సుభాష్ చంద్రబోస్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: జంతర్ మంతర్ లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా చేసిన లాఠీచార్జ్ కు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ విషయంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం దుర్మార్గమని ఆరోపించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వయస్సు విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ విషయంలో విద్యార్థులు




తీవ్రంగా నష్టపోయారని, బిజెపి కేంద్రంలో ఉన్నప్పటి నుంచి దాదాపు 152 సార్లు పేపర్ లీకేజీ జరగడం విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఆరోపించారు. పేపర్ లీకేజీకి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి కత్తుల పరమేష్, సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల గిరి, నియోజకవర్గ నాయకులు సుక్క రాములు, మాద రమేష్, కులుకులపల్లి వెంకటేష్, సాయి, తేజ, నరసింహా, కత్తుల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఒక రోజు సమయం అడిగారు: సీజేపీ

కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ (CJP) ప్రతినిధుల మధ్య చర్చలు ముగిశాయి. ఇందులో భాగంగా కేంద్రం ముందు సీజేపీ మూడు ప్రధాన డిమాండ్లను ఉంచింది. ధర్మేంద్ర ప్రధాన్ (Dharmendra Pradhan) రాజీనామా, పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం వంటి డిమాండ్లు చేసినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన్ రాజీనామా తప్ప మిగతా రెండు డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న తమ డిమాండ్‌పై రేపు మధ్యాహ్నం వరకు ప్రభుత్వం సమయం కోరిందని పేర్కొన్నారు. త్వరలోనే ఆయనను పదవి నుంచి తొలగిస్తుందని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2గంటలపాటు జరిగిన ఈ సమావేశానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ హాజరుకాగా.. సీజేపీ తరఫున పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా వెళ్లారు. నీట్ (NEET) పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా తప్ప మరేదీ ఆమోదయోగ్యం కాదని సీజేపీ డిమాండ్ చేసింది. అది నెరవేరకపోతే ఉద్యమం మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది. ప్రధాన్ వైదొలిగే వరకు తమ నిరసనలు కొనసాగుతాయని పునరుద్ఘాటించింది.



# ఖతార్‌లో భారత రాయబారిగా శ్రీకర్ రెడ్డి నియామకం

ఖతార్‌లో భారత రాయబారిగా తెలుగు వ్యక్తి, సీనియర్ దౌత్యవేత్త కె.శ్రీకర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకంపై భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 2001 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన శ్రీకర్ రెడ్డి.. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలో భారత రాయబారిగా సేవలందిస్తున్నారు.



త్వరలోనే నూతన రాయబారిగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ప్రస్తుతం ఖతార్‌లో భారత రాయబారి విపుల్ స్థానంలో శ్రీకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన శ్రీకర్ రెడ్డి గతంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిగానూ సేవలందించిన విషయం తెలిసిందే.

# మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్.. రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు!

ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయంపై ఆయన ఇచ్చిన భరోసాకు ప్రజల నుంచి విస్తృత ఆమోదం లభించిందనడానికి నిదర్శనంగా.. రాత్రికి రాత్రే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో దాదాపు 10 లక్షల మంది కొత్త ఫాలోవర్లు చేరారు. దీంతో ఆయన మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్ల (10.1 కోట్లు) మైలురాయిని దాటింది. గురువారం రాత్రి ప్రధాని పోస్ట్ చేసిన ఈ సెల్ఫీ వీడియోలో, పేపర్ లీక్‌ల సమస్యపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు.

# సద్గురు సేవలు దేశానికి స్ఫూర్తి: సీఎం విష్ణుదేవ్ సాయి

ముద్దెనహళ్లి (చిక్కబళ్లాపురం): విలువల ఆధారిత విద్యను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేస్తూ సద్గురు శ్రీ మధుసూదన సాయి చేస్తోన్న సేవలు దేశానికే ఆదర్శమని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి (Vishnu Deo Sai) అన్నారు. సత్యసాయి గ్రామంలోని ప్రేమామృతం సభాభవనంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ వాల్యూస్ ఎడ్యుకేషన్' ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన.. విద్య, వైద్య రంగాల్లో సద్గురు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. సద్గురు మధుసూదన సాయి నిర్వహిస్తున్న విలువల విద్యా సదస్సులు ప్రపంచానికి భారతీయ విద్యా తత్వాన్ని పరిచయం చేస్తున్నాయని సీఎం అన్నారు. ఛత్తీస్‌గఢ్‌తో పాటు దేశంలోని పలు



ప్రాంతాల్లో విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమ, కరుణ, సేవా సంప్రదాయాన్ని సద్గురు ముందుకు తీసుకెళ్తున్నారని, భారతీయ సంస్కృతిలో గురుశిష్య పరంపరకు ఉన్న విశిష్టతను ప్రపంచానికి చాటుతున్నారని అన్నారు. పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయని, కానీ ప్రేమతో బోధించేది గురువు మాత్రమేనని శ్రీ మధుసూదన సాయి అన్నారు. సత్యసాయి గ్రామానికి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి తొలిసారిగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలకు అక్కడి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హైస్కూల్, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం రూపొందించిన 'Be Good, See Good, Do Good' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే 'ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ వాల్యూస్ ఎడ్యుకేషన్' వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

# కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ రాజీనామా

కేంద్ర సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. ఆహారశుద్ధి పరిశ్రమలు, రైల్వేశాఖ సహాయ మంత్రిగా ఉన్న రవ్‌నీత్ సింగ్.. రాజ్యసభ ఎంపీగా పదవీకాలం జూన్‌లోనే పూర్తి కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ రాష్ట్రంలో భాజపా బలోపేతానికి రవ్‌నీత్ సింగ్ కృషి చేస్తున్నారు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడే రవ్‌నీత్ సింగ్. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో చేరిన ఆయన.. లుధియానా నుంచి పోటీ



చేసి ఓడిపోయారు. అనంతరం రాజస్థాన్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయిన బిట్టూ పదవీకాలం పూర్తి కావడంతో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

# అబద్ధాలు ఆపండి.. ఇదిగో రుజువు: రాహుల్ గాంధీ



దిల్లీ: ప్రభుత్వం అబద్ధాలు చెప్పడం మానుకోవాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హితవు పలికారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా 'చలో పార్లమెంట్' చేపట్టిన ఆందోళనకారులపై పోలీసులు పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరపలేదంటూ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందంటూ ఆయన మండిపడ్డారు. పెల్లెట్లు తగిలి గాయపడిన సాహిల్ అనే బాధితుడిని పక్కన పెట్టుకొని దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ''ఆందోళనకారులను అడ్డుకునేందుకు పెల్లెట్ గన్‌లను ప్రయోగించలేదని కేంద్రం వాదిస్తోంది. కానీ, ఇదిగో రుజువు. ఈ విద్యార్థి వాటివల్లే గాయపడినట్లు వైద్యులు కూడా చెబుతున్నారు'' అంటూ బాధితుడి గాయాలను మీడియాకు చూపించారు. అతడి కన్ను, మోచేయి, ఇతర శరీర భాగాలపై గాయాలైనట్లు తెలిపారు. ''ఈ సోదరుడి కుడి కన్నుకు పెల్లెట్ తగిలింది. ప్రస్తుతం పూర్తిగా కనిపించడం లేదు. భవిష్యత్‌లో చూపు వస్తుందో, రాదో కూడా చెప్పలేం. ఇలాంటి బాధితులు ఎందరో ఉన్నారు. ఒక్కొక్కరుగా తమ గోడు చెప్పుకొనేందుకు ముందుకొస్తున్నారు'' అని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. భారత్ భవిష్యత్‌పై ప్రభుత్వం కాల్పులు జరిపిందంటూ మండిపడ్డారు. బాధితులకు ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలన్నారు. పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# యువత పోరాటానికి అండగా ఉంటాం: కేటీఆర్




హైదరాబాద్: దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారు. వారి పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) తెలిపారు. దిల్లీ ఘటనలకు నిరసనగా, విద్యార్థులకు సంఘీభావంగా హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ''దిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నాయి. దిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారు. యువత పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టాం. దిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. కేంద్రంలోని భాజపా మతం పేరుతో రాజకీయం చేస్తోంది. రాజకీయ అజెండాతో యువత పోరాటాన్ని మలినం చేయొద్దు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పారు. 12 ఏళ్లు అయింది.. 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? ప్రశ్నాపత్రం లీకేజీ ఒక్క దాని కోసమే కాదు ఆందోళనలు.. నిరాశ, నిస్పృహలో యువత ఉన్నారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడిగితే.. పోలీసులతో కొట్టిస్తున్నారు'' అని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, యువత కార్యక్రమానికి భారీగా హాజరయ్యారు.

# వాహనంపై విరిగిపడ్డ కొండచరియలు.. 13 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లాహౌల్‌స్పితి జిల్లాలో ఓ వాహనంపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. పంగీకిలాడ్ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. కుల్లు నుంచి పంగీ వైపు వెళ్తోన్న టాటా సుమోపై ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో వాహనం వెనుక భాగంలో మంటలు తలెత్తాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం సమయంలో వాహనంలో 15 మంది వరకు ఉన్నట్లు సమాచారం. పెద్ద పెద్ద బండరాళ్లు పడటంతో వాహనం నుజ్జునుజ్జయింది. పంగీ



కిలాడ్ రోడ్డులో గురువారం కూడా కొండచరియలు విరిగిపడటంతో ఈ మార్గాన్ని మూసివేశారు. మరమ్మతుల అనంతరం ఈ ఉదయమే రాకపోకలను పునరుద్ధరించారు. ఈ క్రమంలోనే నేడు మళ్లీ కొండచరియలు విరగడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. వాహన శిథిలాల కింద తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తిని కాపాడి ఆసుపత్రికి తరలించారు.

## మళ్లీ సీరియల్స్‌లోకి అవికా.. ఆ పోస్ట్ అర్థమదేనా?



'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నటి అవికా గోర్ (Avika Gor). బుల్లితెరపై కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత ఓటీటీల్లో, వెండితెరపై తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అయితే, ఈ భామ మళ్లీ టీవీ సీరియల్స్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఆమె చేసిన ఓ పోస్ట్ ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. కెరీర్‌ను ఎక్కడైతే ప్రారంభించానో.. మళ్లీ అక్కడికే చేరుకుంటున్నట్లు అవికా గోర్ పరోక్షంగా వెల్లడించారు. ఈ మేరకు ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టారు. ''ప్రయాణం మొదలుపెట్టిన చోటుకే మళ్లీ చేరుకోవడం ఎంతో అందమైన విషయం. దీని గురించి నేను ఎక్కువగా మాట్లాడను. మనం కొత్త దారుల్లో ప్రయాణించడాన్ని ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకుంటాం. కానీ, జీవితం అప్పుడప్పుడు మనల్ని మన మూలాల దగ్గరకు తీసుకెళ్తుంది. అది వెనక్కి తగ్గినట్టు కాదు. ఒక కొత్త కోణంలో దాన్ని అర్థం చేసుకునేంతగా మనం ఎదిగామని అర్థం'' అని ఆమె రాసుకొచ్చారు. ఇటీవల అవికా గోర్ 'ఎస్‌జే స్టూడియోస్'ని సందర్శించారు. అప్పటినుంచే ఆమె కొత్త టీవీ ప్రాజెక్ట్ ప్రారంభించబోతున్నారన్న ప్రచారం మొదలైంది. దానికి తోడు తాజాగా ఆమె పోస్ట్ కూడా పెట్టడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది.

## 'రామాయణ'.. ప్రతీది ఓ సవాలే: యశ్



దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోన్న పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతోన్న ప్రముఖ శాన్ డియాగో కామిక్‌కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్‌పై యశ్ ప్రశంసలు కురిపించారు. ''రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ గొప్పగా నటించాడు. ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా చూసినప్పుడు అతడి నిబద్ధత కనిపిస్తుంది. ఇలాంటి సినిమాను చిత్రీకరించాలంటే సంకల్ప బలం ఉండాలి. మంచి టీమ్ ఉన్నప్పుడు ప్రతీది కలిసి వస్తుంది. ఈ సినిమా ప్రారంభించాక జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను అర్థం చేసుకోవడం మొదలుపెట్టాం. మేకప్ నుంచి లుక్స్ వరకూ సాంకేతికంగా ఇది ఎంతో సవాలుతో కూడుకున్న పని. మా శక్తివంచన లేకుండా




## నీట్ లీక్‌పై టీజర్ రిలీజ్..

నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశాన్ని కుదిపేస్తున్న వేళ పేపర్ లీక్ ఘటనలపై ఓ వెబ్‌సిరీస్ రాబోతుంది. ది స్కామ్ లీక్డ్ పేరుతో రూపొందిన ఈ సిరీస్ జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ వెబ్‌సిరీస్ టీజర్‌ను ఓటీటీ ప్లాట్‌ఫామ్ రిలీజ్ చేసింది. ఒక నిమిషం తొమ్మిది సెకండ్ల నిడివితో కూడిన ఈ టీజర్ ఆసక్తికరంగా సాగింది. భారీ సెక్యూరిటీ మధ్య చాలా రహస్యంగా ఎగ్జామ్స్ క్వశ్చన్ పేపర్స్ ప్రింట్ అయ్యే సీన్‌తో ఈ టీజర్ మొదలైంది. ఆ తర్వాత కాన్ఫిడెన్షియల్ ట్యాగ్‌తో వాటిని సీల్ చేయడం.. వెహికిల్స్‌లోకి షిఫ్ట్ చేసే క్రమంలో ఓ క్వశ్చన్ పేపర్ మిస్సయినట్లుగా చూపించారు. విద్యార్థుల, ధర్నాలు, ఆత్మహత్యలతో ఎమోషనల్‌గా ఎండ్ చేశారు. ఎన్నో ఘటనలను కళ్లకు కట్టినట్లుగా ఈ టీజర్‌లో చూపించారు. నటీనటుల వివరాలను జీ5 వెల్లడించలేదు. రిలీజ్ డేట్‌ను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నది. మంచి టైమింగ్ చూసి మేకర్స్ ఈ సిరీస్‌ను తెరకెక్కించారంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతోన్నారు.

## ఆ ప్రశ్న అడగొద్దు..

పెళ్లి గురించి ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు కమల్ హాసన్ తనయ శృతి హాసన్ సీరియస్ అయింది. శుక్రవారం ఇన్‌స్టా ద్వారా అభిమానులతో ముచ్చటించిన శృతి తన అప్‌కమింగ్ మూవీస్‌తో పాటు కొత్త ఇల్లు విశేషాలను పంచుకుంది. ఈ సందర్భంగా పెళ్లి గురించి ఏమైనా ప్లాన్స్ చేస్తున్నారా అంటూ ఓ నెటిజన్ అడగ్గా అతడికి సీరియస్‌గా బదులిచ్చింది. "ఇకనైనా ఆ ప్రశ్న అడగటం మానేయండి. పెళ్లి గురించి నన్ను చాలాసార్లు అడిగారు. ఆ ప్రశ్న వినీ వినీ బోర్ కొట్టింది. ఇకనైనా పెళ్లి గురించి అడగటం మానేస్తే మీకు మంచిది.. నాకు మంచిది" అంటూ రిప్లై ఇచ్చింది ఈ అందగత్తె. ప్రస్తుతం ఈ సమాధానం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తోన్న తెలుగు మూవీ ఆకాశంలో ఒక తారలో బోల్డ్ రోల్‌లో నటిస్తోంది ఈ అమ్మడు.



## కొత్త ఇల్లు కొన్నదట..

లేడీ సూపర్ స్టార్ నయనతార చెన్నైలో ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసింది. దాదాపు 31.5 కోట్లతో పోయెస్ గార్డెన్ ఏరియాలో కాస్ట్‌లీ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను కొన్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఇదే ఏరియాలో ప్రస్తుతం రజనీకాంత్, ధనుష్ తో పాటు మరికొందరు సెలిబ్రిటీలు నివసిస్తున్నారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత నివాసం కూడా అదే ఏరియాలో ఉండేది. ఇప్పుడు పోయెస్ గార్డెన్ ఏరియాలో నయన్ ఇల్లు కొనడం ఆసక్తికరంగా మారింది. త్వరలోనే భర్త, పిల్లలతో కలిసి ఈ ఇంటికి షిఫ్ట్ కానున్నట్లు సమాచారం. కాగా ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.13 కోట్ల వరకు రెమ్యూనరేషన్ అందుకుంటోంది. సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్లలో టాప్ ప్లేస్‌లో ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు దక్షిణాదిలో ఆరు సినిమాలు చేస్తోంది. సల్మాన్ ఖాన్ సరసన ఓ బాలీవుడ్ మూవీలో హీరోయిన్‌గా కనిపించబోతుంది.





## ఓటీటీలోకి లవ్ ఓ లవ్

తెలుగు ఫోక్ సింగర్ కమ్ డ్యాన్సర్ నాగదుర్గ హీరోయిన్‌గా నటించిన తమిళ డెబ్యూమూవీ ఓటీటీలోకి వచ్చేస్తోంది. డేట్‌తో పాటు ప్లాట్‌ఫామ్ ఫిక్సయ్యాయి. జూలై 31 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగుతో పాటు తమిళంలో ఈ మూవీ స్ట్రీమింగ్ కాబోతుంది. థియేటర్లలో రిలీజైన మూడు వారాల్లోనే ఓటీటీలో సందడి చేయబోతుంది. రొమాంటిక్ కామెడీగా రూపొందిన లవ్ ఓ లవ్ మూవీలో ధనుష్ మేనల్లుడు పవిష్ హీరోగా నటించాడు. జెన్‌జీ యువత ఆలోచనలు, అభిప్రాయాలు ఎలా ఉంటున్నాయి? జల్సాల కారణంగా ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే అంశాలతో దర్శకుడు మగేష్ రాజేంద్రన్ ఈ సినిమాను తెరకెక్కించారు. దాదాపు ఎనిమిది కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీకి థియేటర్లలో కోటిలోపే కలెక్షన్స్ వచ్చాయి. ప్రస్తుతం నాగదుర్గ తెలుగులో ఇడుపుకాయితం అనే సినిమా చేస్తోంది.



## ధృవ్‌పై కంప్లైంట్.. ఆమె వల్లనేనా?

చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. ఈ తమిళ హీరోపై ఓ టాలీవుడ్ డైరెక్టర్ కంప్లైంట్ ఇచ్చాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ధృవ్ హీరోగా టాలీవుడ్ డైరెక్టర్ రమేష్ వర్మ ఓ సినిమాను గతేడాదే లాంఛ్ చేశారు. ధృవ్ 4 అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఇందులో అనుపమ పరమేశ్వరన్, కయదు లోహర్, కేతికా శర్మ హీరోయిన్లుగా నటించబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు కూడా. ధృవ్‌కు కోటి రూపాయల వరకు అడ్వాన్స్‌గా అందాయట. అయితే షూటింగ్ మొదలుకాకముందే దర్శకనిర్మాతలకు ధృవ్ పెద్ద షాకిచ్చాడు. నాలుగో మూవీని రమేష్ వర్మతో కాకుండా మైత్రీ మూవీ మేకర్స్‌లో చేయబోతున్నట్లు ప్రకటించాడు. దీంతో రమేష్ వర్మతో పాటు నిర్మాతలు చెన్నై ఫిల్మ్ ఛాంబర్‌లో కంప్లైంట్ ఇచ్చినట్లు వార్తలొస్తున్నాయి. ధృవ్‌పై చర్యలు తీసుకునేందుకు ఫిల్మ్ ఛాంబర్ సిద్ధమైనట్లు టాక్ నడుస్తోంది. అనుపమ హీరోయిన్‌గా నటిస్తుండటం వల్లనే ధృవ్ రిజెక్ట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

## ఈ వీకెండ్ ఓటీటీ వినోదం.. 25కు పైగా చిత్రాలు/సిరీస్‌లు

ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్‌ను పంచుతూ ఉంటాయి పోలీస్ డ్రామాలు. దేవి ప్రసాద్ శెట్టి దర్శకత్వంలో రూపొందిన కన్నడ థ్రిల్లర్ 'కేస్ ఆఫ్ కొండాన'. విజయ్ రాఘవేంద్ర, భావన మేనన్ కీలక పాత్రలు పోషించారు. కన్నడలో అలరించిన ఈ మూవీ ఇప్పుడు తెలుగు ఓటీటీ ఈటీవీ విన్‌లో (ETV Win) స్ట్రీమింగ్ అవుతోంది. తెలియకుండా చేసిన ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి వరుసగా తప్పులు చేస్తూ వెళ్తే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయన్న ఆసక్తికర కథాంశంతో దీన్ని తీర్చిదిద్దారు.

కేరళలో వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం 'పళ్లిచట్టంబి'. టొవినో థామస్, కయాదు లోహర్ జంటగా నటించిన ఈ చిత్రానికి డిజో జోస్ ఆంటోని దర్శకత్వం వహించారు. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ మూవీ ఇప్పుడు సోనీలివ్ (Sony Liv) వేదికగా మలయాళంతో పాటు, తెలుగు భాషలోనూ స్ట్రీమింగ్ అవుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ఇందులో కీలక పాత్ర పోషించారు.

బాలీవుడ్ కథానాయకుడు విక్రాంత్ మాస్సే, వేదికా పింటో, మహిమా మక్వానా ప్రధాన పాత్రల్లో రూపొందిన సిరీస్ 'ముసాఫిర్ కెఫే' (Musafir Cafe ott). రుచిర్ అరుణ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌ని టెరిబ్లీ టైనీ టేల్స్, స్టోరీ టెల్లింగ్ ప్లాట్‌ఫామ్












సంస్థలు నిర్మించాయి. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో (Netflix) హిందీతో పాటు, తెలుగు భాషలోనూ స్ట్రీమింగ్ అవుతోంది.

పవన్ కల్యాణ్, సప్తగిరి, రాజ్‌కుమార్ కసిరెడ్డి ప్రధాన పాత్రల్లో వీరు ఉలవల రూపొందించిన చిత్రం 'పురుషః'. ఇటీవల థియేటర్స్‌లో విడుదలైన ఈ మూవీ ఇప్పుడు అమెజాన్‌ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.